ఎంపిపిపై అవిశ్వాస తీర్మాన పత్రం అందజేత

ఆర్డీఓకు అవిశ్వాస తీర్మానం వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీలు

బషీరాబాద్,జూన్ 13ప్రభాతవార్త బషీరాబాద్ ఎంపీపీ కరుణపై అవిశ్వాస తీర్మాన పత్రాన్ని మంగళవారం తాండూర్ ఆర్డీఓ అశోక్‌కుమార్‌కు అందజేశారు. అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందించిన వారిలో క్యాద్గిరా ఎంపీటీసీ సురేష్,కోర్విచెడ్ ఎంపీటీసీ శ్రీనివాస్‌లు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అతి త్వరలో ఎంపీపీపై అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం పే ర్కొన్నట్లు తెలిపారు.దీనికికి వైస్ ఎంపీపీతో పాటు 6 మంది ఎంపీటీసీల మద్దతు ఇచ్చినట్లు ఎంపీటీసీ సురేష్ తెలిపారు.

స్త్రీలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి

- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి - దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13, (ప్రభాతవార్త) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో రాచకొండ పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో, జల్‌పల్లి మున్సిపల్‌న పరిధిలోని ప్రీమియర్ ప్యాలెస్‌లో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ... సమాజంలో సగభాగమైన స్త్రీలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అనేక మహిళ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. స్త్రీ శక్తిని చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మహిళా సాసధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. మహిళా సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైనన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గర్భిణీలు, బాలింతల సంక్షేమానికి కేసీఆర్ కిట్ పథకం కిందలబ్ధిదారులకు రూ.12 వేలు అందిస్తూ, ఆడ పిల్లలకు జన్మనిస్తే ప్రోత్సాహకంగా ఆ తల్లికి మరో వెయ్యి రూపాయలు అదనంగా కలిపి 13 వేలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 13,90,639 మందికి 1261.67 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గర్భిణీల్లో రక్తహీనత నివారణ, పోషకాహారం అందించే లక్ష్యంతో చేపట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం కింద గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను రేపటి నుంచి మన జిల్లాలో కూడా అందించనున్నట్లు తెలిపారు. మహిళల సంపూర్ణ రక్షణ కోసం, సామాజిక భద్రత కోసం దేశంలోనే ప్రప్రథమంగా షీ టీంలు ఏర్పాటు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, 6 సంవత్సరాల లోపు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో 35,700 అంగన్ వాడీల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. వందల కోట్ల రూపాయలతో అమలు చేస్తున్న ఈ పథకం ద్వార 1,73,85,797 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారన్నారు. గర్భిణీలకు ఆసుపత్రులకు వెళ్లి రావడానికి అమ్మ ఒడి పేరుతో అమలు చేస్తున్న పథకం ద్వారా 22,19,504 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.166.19 కోట్లను ఖర్చు చేసిందన్నారు. నేటి వరకు ఆసరా పెన్షన్ పథకం ద్వారా రాష్ట్రంలోని 1,52,050 ఒంటరి మహిళలకు, 1430 కోట్ల రూపాయలను ప్రభుత్వం పెన్షన్‌గా చెల్లించిందన్నారు. ఆడపిల్లల వివాహలకు ఆర్థిక చేయూతనందించి, వారి తల్లిదండ్రులకు అండగా ఉండేందుకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం ద్వార రూ.1,00,116లను ఆర్థిక సహాయంగా అందిస్తుందని, ఈ పథకం ద్వారా 13,03,818 మంది లబ్ధిదారులకు రూ11,775 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. అంగన్ వాడీ వర్కర్ల నెలవారి వేతనాలను రూ.4200 నుంచి 225 శాతం పెంచి నెలకు రూ.13650 అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాలను రూ.2200 నుంచి నెలకు రూ.7వేల వరకు, ఆశా వర్కర్ల వేతనాలను నెలకు రూ.7500 నుంచి రూ.9750 వరకు ప్రభుత్వం పెంచి చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన మొత్తం 1003 రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ కేటగిరికీ చెందిన 3,03,820 మంది బాలికలుండగా, ప్రతి విద్యార్థి కోసం ప్రభుత్వం ఏడాదికి సగటున రూ.1,25,000లు ఖర్చు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలో 50 శాతం, మార్కెట్ కమిటీల్లో 33 శాతం రిజర్వేషన్లను మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ, గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.750 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను రాష్ట్రప్రభుత్వం అందిస్తున్నదని, అభయహస్తం పథకం కింద రూ.546 కోట్ల మహిళా సంఘాల మహిళా వికాసం పట్ల తన చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుందన్నారు. ఈ కార్యక్రమాల్లో డీజీపీ అంజనీ కుమార్, అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేషం, దయానంద్‌గుప్తా, ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాచకొండ కమీషనర్ డి.పి.చౌహాన్, జడ్పీ ఛైర్ పర్సన్ అనిత రెడ్డి, సినీ నటుడు ప్రియదర్శి, జల్‌పల్లి ఛైర్మన్ అబ్దుల్ సాధి, వైస్ ఛైర్మన్ ఫర్హానాజ్, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, ఆర్డీఓ సూరజ్‌కుమార్, డీఆర్డీఏ పీడీ ప్రభాకర్‌రావు, మహిళ శిశు సంక్షేమ అధికారి పద్మజా తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్ భూములపైన తహసీల్దార్ మహేందర్‌రెడ్డి క్లారిటీ

కందుకూరు, జూన్ 13, ప్రభాతవార్త: కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని పలు సర్వేనెంబర్‌లపైన వచ్చిన వివిధ రకాల ఆరోపణలపైన మండల తహసీల్దార్ బి మహేందర్‌రెడ్డి మంగళవారం వివరణ ఇస్తు ప్రతికా ప్రకటన జారీ చేశారు. తిమ్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్‌లు 6, 129, 130, 147, 161, 167, 197, 444, 453, 454, 455, 573, 574, మరియు 575 గల (14) సర్వేనెంబర్‌లలో మొత్తం విస్తీర్ణం 135 ఎకరాల 04 గుంటల భూమిపైన వచ్చిన అరోపనలు సరైనవి కావన్నారు. ఈ విషయమై మండల పరిదిలో అందుబాటులో ఉన్న భూదాన్ రిజిస్టర్, మరియు 22-ఎ ప్రభుత్వ భూమి రిజిస్టర్ రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. అందులో 6, 147, 167, 197, 444, 453, 455, 573, 574, మరియు 575, (10) సర్వేనంబర్లలోని మొత్తం విస్తీర్ణం 98 ఎకరాల 21 గుంటల భూమి భూదాన్ భూమిగా నమోదు గలదు ఇట్టి భూములు ధరణిలో నిషేధిత జాబితాలొ పొందు పర్చినారని తెలిపారు. మిగిలిన సర్వేనెంబర్లు 129, 130, మరియు 161 నాలుగు నెంబర్లలో మొత్తం విస్తీర్ణం 36 ఎకరాల 23 గుంటల భూమి భూదాన్‌భూమి రిజిస్టర్, మరియు 22-ఎ ప్రభుత్వ భూమి రిజిస్టర్లలొ నమోదుగా లేవని తెలిపారు. ఇట్టి సర్వేనెంబర్‌లలోని భూములు గత 20 సంవత్సరాల నుండి క్రయ విక్రయాలు జరుగుతున్నాయని ప్రస్తుతం ధరణిలో భూదాన్ భూమిగా నమోదుగా ఉన్నా యన్నారు. ఆయా సర్వేనంబర్‌లలోని భూములపైన సిసిఎల్ఎ తెలంగాణ గారికి నివేదిక సమర్పించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల తహసీల్దార్ బి మహేందర్‌రెడ్డి తెలిపారు.

పల్లె ప్రగతి దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

పల్లె ప్రగతి దినోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న దృశ్యం

కడ్తాల్,జూన్ 13 ప్రభాతవార్త : 9 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకుని పదో సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం జరిగే పల్లె ప్రగతి ఉత్సవాల ఏర్పాట్లను కడ్తాల్ గ్రామ పంచాయతీ అధికారిని అమృత, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. పల్లెప్రగతి దినోత్సవం రోజున గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక, పల్లె ప్రగతి, వనసర్సరీ, వైకుంఠధామం, డంపింగ్ యార్డు మొదలగు నిర్మాణాలను గ్రామ ప్రజలతో కలిసి సందర్శించాలని అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను, ఆర్థిక వనరులను ఆదాయ వ్యయాలను ప్రజలకు తెలియపరిచే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా సిబ్బందికి అందజేయాల్సిన దుస్తులు, పారిశుద్ధ్య నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ధేశించిన ధరకే బిటి, పత్తి విత్తనాలను విక్రయించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బిటి పత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్ధేశించిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు అధీకృత డీలర్ అమ్మరాదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ,లూజ్,గుర్తింపు పొందని పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మరాదని విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని క్రమవిక్రయాలను ఎప్పటికప్పుడు దస్తాలలో నమోదు చేయడంతో పాటు స్టాక్ బోర్డుపై వివరాలను నమోదు చేయవలన్నారు.ఎవరైనా ఇట్టి నిబంధనలను అతిక్రమస్తే వారి లైసెన్సు రద్దు చేయవలన్నారు.ఎవరైనా ఇట్టి నిబంధనలను అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు,చట్టపరమైన చర్యలు (ఈసి యాక్ట్ 1955) తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

భారత ప్రభుత్వం నిర్ధేశించిన పత్తి విత్తనాల గరిష్ట ధర

బిజి -1 ఆర్ఎస్ .635, బిజి -2 ఆర్ఎస్ 853 రైతులు విత్తనాలను కొన్న తర్వాత డీలర్ నుండి రశీదును తప్పనిసరిగా తీసుకొని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.ఎవరైనా పత్తి విత్తనాలను అధిక ధరకు అమ్మినట్లు గుర్తించినచో నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి రైతులు ఫీర్యాదు చేయవలేనని తెలియజేశారు.

సామాజిక మార్పు కోసం ప్రజలను జాగృతం చేయాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : సామాజికపరంగా మార్పు కోసం ప్రజలను జాగృత పరచవలసిన అవసరం ఉందని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మన్ అరుణ్ హల్దార్ అన్నారు. మంగళవారం దోమ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గత మాసం తలెత్తిన గొడవల కారణంగా సమస్యను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునిల్ కుమార్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డిలతో కలిసి జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మన్ గ్రామాన్ని సందర్శించి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....శతాబ్దాల కాలం గడుస్తున్న గ్రామాల్లో అంటరానితనం కొనసాగడం దురదృష్టకరమని అన్నారు.సమాజంలోని అసమానతలను తొలగించడానికి రాజకీయాలకతీతంగా వివిధ అసమానతలపై అవగాహన కల్పించాలని సూచించారు.చట్టం ముందు అందరూ సమానమేనని,తప్పు చేసే వారిని ఉపేక్షించకుండా జిల్లా యంత్రాంగం ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బ్రాహ్మణపల్లిలో జరిగిన సంఘటనలో పాల్గొన్న దోషులపై ఆలస్యం చేయకుండా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్రాహ్మణపల్లిలో జరిగిన సంఘటనలపై సానుకూల వైఖరిని అవలంభించినందుకు జిల్లా యంత్రాంగం,పోలీస్ శాఖను ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ....గ్రామాల్లో కులాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో మెలగాలన్నారు.బడి అయినా గుడి అయినా కలిసి మెలిసి ఉండాలని సూచించారు.ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రయత్నిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పువు అన్నారు.ప్రతినెల నిర్వహించే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు,కూడా హాజరు అయ్యి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం సమన్వయంతో ముందుకు వెళుతూ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ... బ్రాహ్మణపల్లిలో జరిగిన సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.గ్రామాల్లో ఎలాంటి సంఘటన జరిగిన మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే పరిష్కార దిశగా పని చేయడంతో పాటు బాధితులకు న్యాయం చేస్తామన్నారు.జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పెద్దన్న పాత్ర పోషించి బాధ్యత తీసుకుంటానన్నారు.సమావేశంలో బ్రాహ్మణపల్లిలో జరిగిన సంఘటనను గ్రామానికి చెందిన బాధితులు రఘురాం,అనసూయమ్మలు వివరించారు.అనంతరం వారికి వైస్ చైర్మన్ చేతుల మీదుగా నష్టపరిహారం కింద 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబుమోజెస్,తహసీల్దార్ షహదాబేగం, దళిత సంఘాల నాయకులు కొప్పు భాష సంగీతం ,రాజలింగం,వెంకటయ్య,పాల్గొన్నారు.

చిన్నారులకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు పాదాభివందనాలు

-మంత్రి మల్లారెడ్డి
-మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మహిళా సంక్షేమ దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 13, ప్రభాతవార్త ః తల్లుల కన్నా ఎంతో ఆప్యాయంగా చిన్నారులకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడి టీచర్లకు పాదాబివందనం చేస్తున్నానని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మహిళా సంక్షేమ దినోత్సవాలన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాదికతలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనె మొదటి స్థానంలో ఉందని, మహిళా శిశు సంక్షేమ శాఖను పెద్ద ఎత్తున అమలౌతున్నదని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అంగన్ వాడి టీచర్లు చిన్నారులను కన్నబిడ్డల కన్నా ఎక్కువ చూసుకుంటూ అందిస్తున్న సేవలు ఆమోఘమని, తల్లులు కూడ చేయలేని సేవలు అందిస్తున్న అంగన్‌వాడి టీచర్లకు పాదాబివందనం చేస్తున్నానని ఆయన అన్నారు. వారికి తల్లిలెక్క తినిపించి, ఆడించి విద్యాబుద్ధులు అందించడం మామూలు విషయం కాదని, వారి సేవలకు వెలకట్ట లేమని తెలిపారు. ప్రభుత్వం వారికి అన్ని విదాల అండదండలు అందిస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళలకు పించన్లు, కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మీ, కల్యాణ లక్ష్మీ తదితర పథకాలు దేశంలోనె ఎక్కడా లేని విదంగా అమలు చేస్తున్నారన్నారు. అంగన్‌వాడి టీచర్లు మరింత కష్టపడి చిన్నారులకు, తల్లులకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, ఎంపిపిలు రజితా రాజమల్లారెడ్డి, ఎల్లుబాయి, హరిక మురళీగౌడ్, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాటి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ వైద్య,ఆరోగ్య దినోత్సవం

-కెసిఆర్ కిట్స్,న్యూట్రిషియన్ కిట్స్ పంపిణీ
-నియోజకవర్గాల్లో నర్సింగ్, పారా,మెడికల్ కళాశాలల విద్యార్థులతో సభలు ఏర్పాటు చేయాలి
-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి
జూన్ 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగ 14న బుధవారం వైద్య,ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలను ఘనంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైద్య, ఆరోగ్యదినోత్సవాన్ని నూతన నర్సింగ్, పారా,మెడికల్ విద్యార్థులతో సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సిఎం కెసిఆర్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుల ఆధ్వర్యంలో నూతనంగ వచ్చిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ప్రభుత్వం కెసిఆర్ కిట్స్, న్యూట్రిషియన్ కిట్స్, సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులు, వైద్య ఆరోగ్యసిబ్బంది, నూతన మెడికల్,నర్సింగ్ కళాశాలల విద్యార్థులను ఆహ్వానించి సభలు నిర్వహించి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాక ముందు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వైద్య,ఆరోగ్య పరిస్థితితులను సాధించిన ప్రగతిని సభలో తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న మెడికల్ కాలేజీలు, బస్తీ దావాఖానాలు, పల్లె దావాఖానాలు, కంటి వెలుగు, న్యూట్రిషియన్ కిట్స్, కెసిఆర్ కిట్స్, ఎంసిహెచ్‌లు, మాతాశిశు సంరక్షణ సేవలు, మౌళిక వసతులు గురించి సవివరంగ తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్‌కు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమం తరువాత ఉత్తమ ఆశావర్కర్లను, ఉత్తమ ఎఎన్ఎంలను, ఉత్తమ స్టాఫ్‌ను, ఉత్తమ ల్యాబ్‌టెక్నిషియన్‌ను, ఉత్తమ డాక్టర్లను సన్మానించాలని వారికి అవార్డులు అందించి సత్కరించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు.

కులవృత్తి,చేతివృత్తి వారికి ఇచ్చే ఆర్థిక సహాయంపై సమీక్ష

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 13, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బిసిలు కులవృత్తి,చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయంపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సమీక్షించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బిసిల కులవృత్తి,చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే విషయంపై జిల్లా బిసి అభివృద్ధి అధికారి బి.కేశురామ్, సంబంధిత అధికారులు, మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్స్ కమిషనర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలలో కులవృత్తులు,చేతివృత్తుల వారికి పనిముట్లు, ముడిసరుకులు కొనుగోలు కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతుందని అన్నారు. ఈ నెల 6 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ తరువాత 20వ తేదీ నుంచి 26వరకు ధరఖాస్తుల విచారణ చేయటం జరుగుతుందన్నారు. బిసిలు కులవృత్తులు, చేతివృత్తుల వారు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం చేసుకున్న ధరఖాస్తులను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిసి అభివృద్ధి అధికారి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను అందజేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి బి.కేశురామ్,పలువురు ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

..అర్హత గల 15 బిసి కులాలు ఇవే..

లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందే వారిలో బిసిల కులవృత్తి,చేతివృత్తుల వారి కులాల వివరాలు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇలా ఉన్నాయి..1.నాయిబ్రాహ్మణ, 2.రజక, 3.సాగర ఉప్పర, 4.కుమ్మరి-శాలివాహన, 5.అవుసుల, 6.కంసాలి, 7.కమ్మరి, 8.కంచరి, 9.వడ్ల-వడ్ర-వడ్రంగి అండ్ శిల్పిలు, 10.కృష్ణబలిజ పూసల, 11.మేదర, 12.వడ్డెర, 13.ఆరేకటిక, 14.మేర, 15.ఎంబిసిలో (పేదలు తక్కువ సంఖ్యలో ఉన్న కులాల వారు) లు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందటానికి అర్హులుగ ప్రభుత్వం గుర్తించింది. ఈ కులాల చేతివృత్తి పనుల వారు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పొందటం కోసం ఈ నెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బుక్క వేణుగోపాల్

శంషాబాద్ జూన్13,ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శంషాబాద్ మండలం నర్కూడ గ్రామానికి చెందిన బుక్క వేణుగోపాల్‌ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ ఆదేశాలు జారీ చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్న వేణుగోపాల్‌కు రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నిరంతరం పార్టీ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టత కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలుస్తున్నది.శంషాబాద్ మండలానికి చెందిన వేణుగోపాల్ గతంలో ఎంపిటిసి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆ తర్వాత టిడిపిలో చేరిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.తెలుగుదేశం,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి పోటీ చేశారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు.అనంతరం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ సా సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ పిలిస్తే పలికే నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిందని బుక్క వేణుగోపాల్ పేర్కొన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బండి సంజయ్ ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

కీసర,జూన్13,ప్రభాతవార్తః

ఆర్థిక ఇబ్బందులతో కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుందన్‌పల్లి గ్రామంలో జరిగింది.సిఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కడమంచి నర్సింహ్మ (38) కుందన్‌పల్లి గ్రామంలో కౌలురైతుగా పనిచేస్తున్నాడు.మృతుడు నర్సింహ్మకి చాలా అప్పులు అయ్యాయి.ఆర్థికంగా చాలా ఇబ్బందులు రావడంతో ఆత్మహత

మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కృషి

- మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

గుండ్లపోచంపల్లిలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్, జూన్ 13, ప్రభాతవార్త ః

తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు నిరంతర కృషి చేస్తున్నదని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవాన్ని మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘం సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లకు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అదే విదంగా మహిళా ఉద్యోగులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుంచి వృద్ధ మహిళలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ఆనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ తదితర పథకాలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొండాపూర్‌లో వైద్య శిభిరాన్ని సందర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, జూన్ 13, ప్రభాతవార్త:

ఉచిత వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని కమ్యూనిటీ భవనంలో మంగళవారం మెడిసిటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్ చైర్మన్ మాధవరెడ్డిలు శిభిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. ఈసందర్భంగా వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు జరిపి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సంస్థలు ఉచిత శిభిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, వైద్యులు బిఎన్.రెడ్డి, శోభ, కల్పన, వైద్య సిబ్బంది సమత, ముత్యంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా సుదర్శన్‌రెడ్డి, శోభారాణి

జన్‌సంపర్క్ అభియాన్ సన్నాహాక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, శోభారాణి

ఘట్‌కేసర్, జూన్ 13, ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణిలు నియమితులయ్యారు. బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా నుంచి ఘట్‌కేసర్ మండలానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించారు. ఈమేరకు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా మహిళా మోర్చ ప్రధానకార్యదర్శి-ఎంపిటిసి కొమ్మిడి భోభారాణిలు పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండటంతో వారికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించారు. ఖమ్మంలో జరుగనున్న జన్ సంపర్క్ అభియాన్ సభ సందర్భంగా ఎంపిపిని సూర్యాపేట్ ఇంచార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. మండలానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు రాష్ట్ర కమిటీలో చోటు లభించడం పట్ల స్థానిక బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

విశ్వవిశ్వాని కళాశాలలో గొడవ

-దాడి చేసిన వారిపై కేసు నమోదు

శామీర్‌పేట, జూన్ 13, ప్రభాతవార్త

తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో జరిగిన గొడవలో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం శామీర్‌పేట పోలీసులు తెలిపారు. బాధితుడు ధీరజ్ ఫిర్యాదు మేరకు దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 12వ తేదీన సోమవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో ధీరజ్, చరణ్ అనే మరో వ్యక్తితో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఆ సమయంలో వివేక్ అనే వ్యక్తి అక్కడి వచ్చి చరణ్ చేతులు పట్టుకుని తీసుకెళ్లినట్లు తెలిపారు. అపుడు ఫిర్యాదుదారుడు వివేక్‌ను ఆపి, అతన్ని ఎందుకు తీసుకవెళ్తున్నావంటూ అడిగినట్లు తెలిపారు. దీంతో వివేక్ ఫిర్యాదుదారుడితో గొడవ పడి కొట్టినట్లు తెలిపారు. ఆ తరువాత సాయంత్రం 4.15గంటల సమయంలో వివేక్, యశ్వంత్, శశి, విఘ్నేశ్‌లతో పాటు మరో ముపై మంది వరకు (బయటి వ్యక్తులు) విశ్వవిశ్వాని కళాశాలకు వచ్చి ఫిర్యాదుదారున్ని కొట్టినట్లు తెలిపారు. లాలూగౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదుదారుడిని ఇటుకతో కొట్టినట్లు తెలిపారు. దీంతో అతని తలపై రక్తపు గాయం అయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఈ విషయంపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈటలపై విమర్శలు చేయటం దారుణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 13, ప్రభాతవార్త

మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై సొంత పార్టీ నాయకులు కొందరు విమర్శలు చేయటం దారుణమని బిజెపి రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా ట్రేడ్ కామర్స్ సెల్ కన్వీనర్ రామిడి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పలు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగ గతంలో పలు సార్లు గతంలో పనిచేశారని, బిజెపిలో ఉన్న ఈటల రాజేందర్‌ను ఆ పార్టీ నాయకులే కొందరు విమర్శలు చేయటం శోచనీయమన్నారు. సొంత పార్టీ నాయకులు విమర్శించటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈటల తనకు పదవి వస్తుందని ఎక్కడ ఎవరితోనూ చెప్పలేదని, రాష్ట్ర వ్యాప్తంగ ఉన్న తన లాంటి అభిమానులు, ఉద్యమకారులు తెలంగాణ ప్రజలు ఈటల వంటి వారు సిఎంగా చూడాలని కోరుకుంటున్నారని రామిడి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలు ఈటల రాజేందర్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. బిజెపిలో ఉంటున్న వారే కొందరు ఈటలపై విమర్శలు చేస్తున్నారని వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

విద్యార్థులకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, జూన్ 13, ప్రభాతవార్త:

మహిళలకు సాధికారికత కల్పించడంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 12వ రోజు మంగళవారం జిన్నారం మండలం మాదారం గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దంపతులకు కోలాటం, బతుకమ్మలతో మహిళలు ఘనస్వాగతం పలికారు. వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్న సమున్నతలక్ష్యంతో సీఎం కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని అన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, పారిశ్రామిక రంగంల్లోనూ ప్రోత్సాహకాలు అందిస్తోందని చెప్పారు. దీనిమూలంగా మహిళలు ఇప్పుడు విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతోపాటు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, కళా సాంస్కృతిక, సేవా విభాగాలి, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక విషయాలలో పరుషులకు దీటుగా దూసుకెళ్తున్నారన్నారు. దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం ప్రారంభించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరువు మండలం చిట్కుల్ గురుకులపాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీఅలరించింది. మెరుగైన ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.10 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ ప్రభాకర్, ఎంపిపిలు దేవానందం, సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, జడ్పీటిసిలు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్లు రోజా బాల్‌రెడ్డి, లలిత సోమిరెడ్డి, డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి జనగామ జిల్లా ఇన్‌చార్జి పాపారావు

మాట్లాడుతున్న పాపారావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే పలు పథకాలలో కేంద్రం నిధులు ఉన్నాయని బిజెపి జనగామ జిల్లా ఇన్‌చార్జి పాపారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మహజన్ సంపర్క్ అభియాన్‌కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి బిజెపి మోర్చా కమిటీలతో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గరీబ్ కళ్యాణ్‌యోజన, అవాస్ యోజనలాంటి కొన్ని పథ కాలను రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, రైల్వే లైన్ నిర్మాణం పనులు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం తామే చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశం, రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని మోడీ పనిచేస్తున్నారని తెలిపారు. మెడికల్ కళాశాలలకు అనుమతులు, నిర్వహణ ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఈ విషయం బిఆర్‌ఎస్ మంత్రులకు, నాయకులకు తెలియకపోవడం సిగ్గుచేటన్నారు. కరోనా సమయంలో పెద్దపెద్ద దేశాలు వ్యాక్సిన్ అమ్ముకుంటే ప్రధాని మోడీ మాత్రం దేశవ్యాప్తంగా వాక్సిన్ ఉచితంగా అందించారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ సర్కారుకృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. రేషన్ షాపుల ద్వారా నేటికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం అంది స్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెబుతుందని మండిపడ్డారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, నాయకులు వంగ రాంచంద్రరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, నర్సింహారెడ్డి, గుండ్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గురువారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి

గురువారెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకట్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, జూన్ 13, ప్రభాతవార్త :

సిద్దిపేట మొదటి ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమర యోధులు ఎడ్ల గురువారెడ్డి పోరాటాలు, ఆయన చేసిన సేవలు మరువలేనివని.. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, సిద్దిపేట ప్రథమ ఎమ్మెల్యే స్వర్గీయ ఎడ్ల గురువారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా విక్టరీ టాకీస్ చౌరస్తా వద్ద అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందంతో కలిసి గురువారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురువారెడ్డి సిద్దిపేట ప్రాంతానికి డిగ్రీ కళాశాల, కరెంటు తీసుకొచ్చారని గుర్తు చేశారు. అయన చనిపోయేముందు ఆయనకు వచ్చే ఎమ్మెల్యే పెన్షన్ కూడా పార్టీకి ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు మాట్లాడుతూ గురువారెడ్డి సిద్దిపేట ప్రాంతానికి అనేక సేవలు చేశారని అయన అడుగు జాడల్లో నడువాలన్నారు. టియూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి,సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు మాట్లాడారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు బన్సీలాల్,కిష్టపురం లక్ష్మణ్, కనకుంట్ల శంకర్, హరీఫ్, జేరిపోతుల జనార్ధన్, కర్ణాల చంద్రం, పిట్ల మల్లేశం, కృష్ణ, బిక్షపతి పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు ప్రోత్సాహకాలు

ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

మాట్లాడుతున్న వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, జూన్ 13,ప్రభాతవార్త :

మహిళా సంక్షేమానికి దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని విప్లవాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం రోజున పట్టణంలోని టీచర్స్ ట్రేనింగ్ సెంటర్ భవనంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ మహిళా ఆరోగ్య పరిరక్షణ,భద్రతతో పాటు వారు అన్ని రంగాల్లో రానించేందుకు ప్రత్యేక ప్రోత్సహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సిఎం కేసీఆర్ మహిళల కోసం రిజర్వేషన్లు పెంచి మహిళా సాధికారిత కోసం కృషి చేస్తున్నారన్నారు.ఏ సంక్షేమ పథకమైనా కుటుంబానికి అందాలంటే ఇంటి మహిళ పేరు మీదనే ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు.మహిళల సంక్షేమం కోసం ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం,గర్భవతి బాలి ంతలకు పౌష్టికాహారం,వారి భద్రతకు షీటీమ్స్,లైగింక గృహిహింసల సత్వర పరిష్కారానికి సఖి,బరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళ ప్రసూతి సెలవు,చైల్డ్‌కేర్ సెలవులు,కేసీఆర్ కిట్,ఆసరా ఫించన్లు,కళ్యాణలక్ష్మి,షీటీమ్,బరోసా, సఖి కేంద్రాలు,విహబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు ఆయాలకు 300శాతం జీతాలె పెంచింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంక్ లింకేజీ ద్వార ఆర్థిక సహాయంతో పాటు వడ్డీలేని రుణాలు అందించడంతో కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఒంటరి మహిళలతో పాటు బిడి కార్మికులకు ఆర్థిక సహాయం తెలంగాణలో తప్పితే ఎక్కడా ఉండదన్నారు.అనంరతం మహిళల సమైక్యకు బ్యాంకు లింగేజీతో 7కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ,ఎంపిపి లకావత్ మానససుభాష్,హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మెన్ సుధీర్‌కుమార్,మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ మహిళలకు ముఖ్యమంత్రి ప్రథమ ప్రాదాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. మిషన్ భగీరథతో మహిళలకు నీటి కష్టాలు తొలగించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఒంటరి మహిళలకు పెన్షను, రౌండ్ ద క్లాక్‌గా విద్యుత్ సరఫరా, కేసిఆర్ కిట్, న్యూట్రేషన్ కిట్, ప్రసవించిన గర్భిణీలకు 13వేల రూపాయలు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహిళల భద్రత కోసం షీ-టీం, భరోసా కేంద్రాలు ఏర్పాటు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం కేసిఆర్‌దే అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతి బాలిక విద్యను అందుకునేలా చేస్తున్నది ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. గృహ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జయదేవ్, ఆర్‌డిఓ వెంకారెడ్డి, న్యాల్‌కల్ ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి, తహసీల్దార్ జయస్వామి, మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, సర్పంచ్ సురేష్ బంగారి, మాజీ జడ్పీటిసి మాణిక్యమ్మ, ఎంపిడిలోలు, ఎంపిఓలు, ఆయా శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

హరీష్‌రావుకు విద్యాధరిక్షేత్ర జ్ఞాపికను అందజేస్తున్న విజయేంద్ర సరస్వతి

గొప్ప పుణ్యక్షేత్రంగా విద్యాసరస్వతి క్షేత్రం

-మంత్రి తన్నీరు హరీష్‌రావు

వర్గల్, జూన్ 13 (ప్రభాతవార్త): ఆధ్యాత్మికతను పంచుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. మంగళవారం శ్రీ విద్యాధరి క్షేత్రంలో పూజలు నిర్వహించగా జగద్గురువు శ్రీశంకర విజయేంద్రసరస్వతి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి చేతులమీదుగా సత్కారం పొందారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న వర్గల్‌క్షేత్రం అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్త, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, డాక్టర్ మల్లేశం, ఎంపిపి అధ్యక్షురాలు లతా రమేష్‌గౌడ్, దాసరి అమరావతి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, జేజల వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

17న ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు ప్రారంభం

రామచంద్రాపురం, జూన్ 13, ప్రభాతవార్త: మండలంలోని వెలిమెల గ్రామంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 17వ తారీఖు నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉదయం 10.30 గంటల నుంచి స్పాట్ అడ్మీషన్‌ల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ రాంప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపిసి, ఎంపిసి, సిఈసి గ్రూపులలో మిగిలిపోయిన ఖాళీల భర్తీ కోసం స్పాట్ అడీన్మషన్‌లను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలలో చేరాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ కాపీలను తీసుకుని కళాశాలకు చేరుకోవాలని సూచించారు. సీట్ల కేటాయింపులో కులం, లింగం అర్హతను పరిగణలోనికి తీసుకుంటామన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న పులిమామిడి రాజు

సదాశివపేట, జూన్ 13, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని శ్రీదుర్గా భవాని మాత ఆలయాన్ని బిఆర్‌ఎస్ నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు మంగళవారం అమ్మవారిని ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వినతి మేరకు పులిమామిడి రాజు ఆలయానికి రూ. 51 వేల విరాళాన్ని అందించారు. సమాజ సేవకు, ఆధ్యాత్మిక పనులకు పులిమామిడి రాజు అందచేస్తున్న సహకారాలను ఆలయ కమిటి బాధ్యులు కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పటాన్‌చెరువు, జూన్ 13, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం అండూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో సిరిమణి గణేష్ మృతి చెందాడు. ఈ సంఘటన అండూర్‌లో జరిగింది. విషయం తెలుసుకున్న పటాన్‌చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్‌గౌడ్ సిరిమణి గణేష్ కుటుంబానికి రూ.50లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపిపి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపిపి గంగు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవిగౌడ్, రవూల సత్యనారాయణ, రాజ్‌గోపాల్‌రెడ్డి, పర్వతాలు యాదవ్, దుర్గేశ్, శ్రీనివాస్‌చారి, దుర్గరాజుగౌడ్, అమాద్‌గౌడ్, సత్యనారాయణ, రావూల శ్యామ్, మల్లేశం, శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన ఎస్ఐ

జహీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: పోతే మరిచిపోవాలన్న రోజులు పోయాయి. సాంకేతిక పరిజ్ఞానంతో (సీఈఐఆర్ అప్లికేషన్)తో నెల రోజుల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడికి చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్ మంగళవారం అందించారు. ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం... నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం మాడ్గి గ్రామానికి చెందిన సిరిసిగి జర్నప్ప తన ద్విచక్ర వాహనంపై బంటారం వెళుతున్న క్రమంలో జేబులో నుంచి సెల్‌ఫోన్ పడిపోయింది. సెల్‌ఫోన్ పడిపోయిన విషయాన్ని గుర్తించిన జర్నప్ప చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాకు చేరుకుని సెల్ ఫోన్ పడిపోయినట్లు ధరఖాస్తు అందచేశాడు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వార ఎస్ఐ కాశీనాథ్, రైటర్ సికిందర్‌లు మొబైల్ ఫోన్‌ని ట్రాక్ చేసి ఫోన్‌ను ఠాణాకు తెప్పించుకోగలిగారు. మంగళ

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి జూన్ 13,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పథకాన్ని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన వద్దే లక్ష్మమ్మకు రూ.18వేలు, కోరింతకుంట తండాకు చెందిన ఎం కిషన్‌కు 29వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరింతకుంట ఉప సర్పంచ్, రవి, మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, కోఆప్షన్ సభ్యులు, బుచ్చయ్య, దస్తగిరి, బాలు, మోహన్‌లాల్, రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

రాజేందర్ రెడ్డిని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి తండ్రి రామకృష్ణ రెడ్డి సోమవారం మరణించడంతో మంగళవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, జైపాల్ రెడ్డి, మీసాల ఆంజనేయులు, మోహన్ రెడ్డి, శ్రీరాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లి దేవత విగ్రహ ప్రతిష్ఠాపన

ఎల్లమ్మ తల్లి ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

తలకొండపల్లి జూన్13,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి దేవత నూతన విగ్రహ ప్రతిష్ట మరియు కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో అన్నదానం చేయగా బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 10వేల రూపాయల విరాళం అందజేశారు. పూజలో ఐక్యత ఫౌండేషన్ ఎక్సుక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, సర్పంచ్ చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి భగవాన్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, నర్సింహ కృష్ణా రెడ్డి, మల్లయ్య, శ్రీను, జగదీష్, అమరెందర్, రాఘవేందర్, పాల్గొన్నారు.

ముదిరాజ్ యూత్ మండల అధ్యక్షుడిగా నాగరాజు నియామకం

తలకొండపల్లి జూన్13,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షుడిగా పుట్ట నాగరాజు ముదిరాజ్‌ను నియమించారు. ఈ సందర్భంగా నాగరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ.... ముదిరాజులను బిసి -డి నుండి బిసి -ఎలోకి మార్వడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతిక్షణం పోరాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్ ముదిరాజ్, కాటిక నరేష్ ముదిరాజ్, నూకం రమేష్, నూకం శివ, పద్మ రాము, ఈసారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని గ్లోబల్ ప్రైడ్ స్కూల్ సీజ్

ఆమనగల్లులోని గ్లోబల్ ప్రైడ్ స్కూల్‌ను సీజ్ చేస్తున్న ఎంఈఓ సర్దార్‌నాయక్

ఆమనగల్లు, జూన్13, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని పోస్టాఫీసు వెనుక ప్రాంతంలోని గ్లోబల్ ప్రైడ్ ప్రైవేటు నూతన పాఠశాలను ప్రభుత్వ అనుమతులు లేని కారణంగా మంగళవారం స్థానిక ఎంఈఓ సర్దార్‌నాయక్ సీజ్ చేశారు. సీఆర్‌పీలతో కలిసి వెళ్ళిన ఎంఈఓ పాఠశాలకు చెందిన పత్రాలను పరిశీలించి సరైన పత్రాలు లేక పోవడంతో పాఠశాల నిర్వహణకు అనర్హత క్రింద ప్రకటిస్తూ సీజ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా గత నెలలో గ్లోబల్ ప్రైడ్ ప్రైవేటు పాఠశాల ప్రారంభించి 2023 అకాడమీక్ క్యాలండర్‌లో అడ్మీషన్లకు శ్రీకారం చుట్టారు. విద్యా సంవత్సరం ఆరంభమైనప్పటికీ పాఠశాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు రాకపోవడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంఈఓ చర్యలు చేపట్టారు. కాగా అనుమతులు లేకుండానే అడ్మీషన్లను ప్రారంభించడం సరికాదని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తకోట దయాకర్‌రెడ్డికి శ్రద్ధాంజలి

ఆమనగల్లులో కొత్తకోట దయాకర్‌రెడ్డికి యాదిలాల్‌తో కలిసి నివాళులు

ఆమనగల్లు, జూన్13, ప్రభాతవార్త: కొత్తకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తకోట దయాకర్‌రెడ్డి అకాల మరణం తెలుగుదేశంపార్టీ, ప్రజలకు తీరని లోటని కల్వకుర్తి టీడీపీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. ప్రజాసేవకు దయాకర్‌రెడ్డి ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో రాజీవ్ చౌరస్తా వద్ద కొత్తకోట దయాకర్‌రెడ్డి చిత్రపటం ఎదుట ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కండె భాస్కర్, ఎంగలి శ్రీధర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, నరేశ్‌యాదవ్, కాలె మల్లయ్య, పూసలి వెంకటేశ్, పాష తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

శంకర్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త: హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. న్యూ అశోక్‌ఖాద్రి గ్రీన్ వెంచర్ సమీపంలో మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడడం వల్ల మహమ్మద్ చాంద్ పాషా (32) తన పని కోసం మోటార్ సైకిల్‌పై ఈ నెల 12వ తేదీ శంకర్‌పల్లికి వెళ్లి తిరిగి పని ముగించుకుని శంకర్‌పల్లి నుంచి మోకిలా మీదుగా రాజేంద్రనగర్‌కు వెళుతుండగా రాత్రి 11.50 సమయంలో మోకిల సమీపంలో ఉన్న అశోక ఖాద్రి వెంచర్ దగ్గర అదుపు తప్పి కిందపడగా తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి చనిపోయాడు. ఈ సంఘటనపై మోకిలా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

-ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, జూన్13, ప్రభాతవార్త: మహిళా సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ముందెన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి కెసీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యతినిస్తూ వివిధ రంగాలలో వారికి చేయూతనందిస్తున్నారని ఆయన కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆమనగల్లు ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ విజయోత్సవం జరుపుకున్నారు. సీడీపీఓ సక్కుభాయి అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సంబురాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఆమనగల్లు జడ్పీటీసీ అనురాధ పత్యనాయక్, మార్కెట్ కమీటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం, ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికీ గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న తోడ్పాటుతో రాష్ట్రంలో మహిళలు ఆర్థిక స్వాలంభన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఉపాధిరంగంలో మహిళలు రాణించేందుకు రుణాలు, పొదుపు సంఘాల బలోపేతం వంటి చర్యలను ప్రభుత్వం పగడ్బందీగా చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరుడు, మేనమామలాగా మహిళలకు తోడుగా ఉంటున్నారన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాబోవు

ఆమనగల్లులో సీడీపీఓ సక్కుభాయిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

కాలంలో భారాస ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందన్నారు. ఈసందర్భంగా 26 మందికి కళ్యాణలక్ష్మి, మహిళా సంఘాలకు స్త్రీ నిధి చెక్కులను పంపిణి చేశారు. అలాగే అంగన్‌వాడీలో ప్రతిభ కనబర్చిన పలువురులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మ వెంకటయ్య, సర్పంచులు సోన శ్రీనునాయక్, గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, నిట్టనారాయణ, పత్యనాయక్, దోనాదుల కుమార్, సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్‌గౌడ్, రమేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, రూపం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినయోగదారుల ఫోరం జిల్లా నూతన అధ్యక్షుడిగా లక్ష్మినారాయణ నియామకం

దేవరయాంజాల్‌కు చెందిన పెండం లక్ష్మినారాయణ(నాని) వినయోగదారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులై నియామక పత్రాన్ని జాతీయ కన్వీనర్ సింపల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్న దృశ్యం

శామీర్‌పేట, జూన్ 13, ప్రభాతవార్త వినియోగదారుల ఫోరం మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షులుగా పెండం లక్ష్మినారాయణ(నాని) (దేవరయాంజాల్) నియమితులయ్యారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన పెండం లక్ష్మినారాయణ (నాని) వినియోగదారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. అయితే వినియోగదారుల ఫోరం జాతీయ కన్వీనర్ సింపల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రొండా మల్లారెడ్డి చేతుల మీదుగా జిల్లా వినియోగదారులు ఫోరం అధ్యక్షులుగా పెండం లక్ష్మినారాయణ నియామక (ఉత్తర్వుల) పత్రాన్ని పూడురులో జరిగిన సమావేశంలో ఆయన అందుకున్నారు. వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా తనను నియమించినందుకు వినియోగదారుల ఫోరం జాతీయ కన్వీనర్ సింపల్ రాథోడ్‌కు, రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్‌కు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రొండా మల్లారెడ్డిలకు, సహకరించి రాష్ట్ర కార్యదర్శిలకు, నాయకులకు జిల్లా అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ దన్యవాదాలు తెలియజేశారు. వినియోగదారులకు సేవలు అందించటానికి కృషి చేయాలని, మండలాల స్థాయిలో కూడ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని సేవలు అందించాలని వినియోగదారుల జాతీయ కన్వీనర్ సింపల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్‌లు ఆయనకు సూచించారు. వినియోగదారులు నష్టపోకుండ ప్రతి చిన్న వస్తువు నుంచి బంగారం వరకు కూడ కల్తీకి తావు లేకుండ, నాణ్యతగ ఉండేలా వినియోగదారులు పొందటానికి వస్తువులను నాణ్యతను గుర్తించే విధంగ ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని జిల్లా కమిటీ ద్వారా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. జాతీయ కన్వీనర్, రాష్ట్ర అధ్యక్షుల, ఉపాధ్యక్షుల సూచనల, సలహాల మేరకు తాను మేడ్చల్ జిల్లాలో వినియోగదారుల ఫోరం కమిటీ ద్వారా ప్రజలను చైతన్యం చేయటానికి, వస్తువుల కొనుగోలులో ప్రజలు నష్ట పోకుండ వారిలో చైతన్యం చేయటానికి కృషి చేస్తామనని జిల్లా వినియోగదారుల ఫోరం నూతన అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ (నాని) పేర్కొన్నారు. వినియోగ దారుల ప్రాథమిక హక్కులు పొందటానికి, అవినీతిని నిర్మూలించటానికి కృషి చేస్తా నని సేవా కార్యక్రమంగా ప్రజలకు చేయూతగ ఉంటూ జిల్లా వినియోగదారుల ఫో రంను మరింత పటిష్టం చేస్తామని జిల్లా నూతన అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ తెలిపారు.

మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుంది

కీసర,జూన్13,ప్రభాతవార్తః మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రేషన్ కిట్లు, అమ్మవడి, ఆరోగ్య లక్ష్మి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు పారితోషకం పెంపు, మహిళలకు భద్రత చర్యలు సంబందించి ఉన్నటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లను, అంగన్‌వాడీ టీచర్లను, ఆర్‌పిలను, మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,

నాగారం మున్సిపల్ కార్యాలయంలో మహిళలతో కేక్ కట్ చేయిస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ పావనియాదవ్

ఘట్‌కేసర్, జూన్ 13, ప్రభాతవార్త: మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురు మహిళలు, పథకాల లబ్దిదారులను శాలువాలతో సన్మానించారు. చైర్‌పర్సన్ పావనియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, గర్భిణీలకు ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ కిట్, పౌష్టికాహార కిట్, ఆరోగ్య మహిళ, పోలీసు శాఖ, మార్కెట్ కమిటీల్లో 33 శాతం రిజర్వేషన్లు, మహిళల భద్రతకు షీటీమ్స్, వి-హబ్ ఏర్పాటు వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి దేశంలో ఏరాష్ట్రం అమలు చేయని పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, బర్ల శశికళ, షేక్‌జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొట్టు అరుణ, పల్లె అరుణ, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, ఆర్‌పీలు, షాదీముభారక్, కళ్యాణలక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందజేత

కొడంగల్,జూన్ 13ప్రభాతవార్త కొడంగల్ మండల పరిధిలోని పోచమ్మతండా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నుంచి సరఫరా అయిన పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ శంకర్‌నాయక్ విద్యార్థులకు అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉచితంగా దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యాబివృద్ధిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శంకర్‌నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. దినేష్‌సింగ్, ఎస్ఎంసీ చెర్మేన్ గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న సర్పంచ్ శంకర్‌నాయక్

మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వం కృషి : చైర్మన్

పోచారం మున్సిపల్‌లో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళా కౌన్సిలర్లు, అధికారులకు శాలువా కప్పి సత్కరించిన చైర్మన్ కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 13, ప్రభాతవార్త: మహిళలు రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థలో యాబ్బైశాతం రిజర్వేషన్‌తో పాటు పోలీస్ ఉద్యోగ నియమకాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మంగళవారం మహిళ కౌన్సిలర్లు, మహిళ అధికారులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళల కొరకు చేపట్టిన సంక్షేమ పథకాలను చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, మహిళా కౌన్సిలర్లు బద్దం మమత, అబ్బవతి సరిత, సుధాలక్ష్మి, సామల శ్రీలత, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వీ రవీందర్, కో ఆప్షన్ సభ్యులు బి. శకుంతల, ఎండీ. అక్రం అలీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొయినాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: మొయినాబాద్ మడలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 14వ తేదీ బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మొయినాబాద్ ఆపరేషన్స్ ఏఈ బానోతు ఆము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనకమామిడి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి కనకమామిడి ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కనకమామిడి గ్రామం, కనకమామిడి ఫీడర్‌లోని అన్ని ఫ్రాంహౌస్‌లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇదే సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి ఎస్‌వి ఫీడర్ పరిధిలోని ఐయాన్ కాలేజీ, కెఎస్ రాజు ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ బానోతు ఆము తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

అవుశాపూర్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వై. కావేరి.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 13, ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమవిద్యార్థులుగా ఎదగాలని సర్పంచ్ ఏనుగు కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ వై. కావేరి విద్యార్థులకు పంపిణీ చేశారు. తమ భవిష్యత్తు కొరకు విద్యార్థులు మంచిగా చదువుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, వార్డు కుశలవ రెడ్డి, కే. మల్లేశ్, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు,జర్నలిస్టులకు స్థలం కేటాయించాలి

తలకొండపల్లి జూన్13,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో 6,7 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిని తలకొండపల్లి గ్రామంలోని నిరుపేదలకు మరియు మండల జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వాలని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి పద్మ నర్సింహా ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మ నర్సింహ మాట్లాడుతూ...తలకొండపల్లి గ్రామంలో పేద ప్రజలు బయట ఇంటి స్థలం కొనే స్తోమత లేక ఒకే ఇంటిలో రెండు నుండి మూడు కుటుంబాలు జీవనం సాగిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాలిచీమల మల్లేష్, కటికెల పాండు, వార్డు మెంబర్ విట్టల్, కుమార్, నర్సింహ, గణేష్, కృష్ణయ్య, మహేష్, హరీష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శికి గ్రామస్తులు వినతి

తలకొండపల్లి జూన్13,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ ,సంగాయిపల్లి గ్రామాల సమీపంలో ఏర్పాటు చేయబోతున్న స్నేహ కంపెనీ పౌల్ట్రీ ఫారం పనులను నిలిపివేయాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.....సామాన్య రైతు ఒక కోళ్ల ఫారం వేసుకోవాలి అంటే గ్రామానికి 2కిల్లో మీటర్ల దూరం వేసుకోవాలి అలాంటిది ఒక పెద్ద కంపెనీ ఊరికి దగ్గరలో పెట్టడం మూలంగా గ్రామ అభివృద్ధి మరియు ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అదేవిధంగా వెల్జాల్ గ్రామానికి తలమానికంగా ఉన్న చెరువు కలుషితం అవుతుందని దీని దృష్టిలో పెట్టుకొని అందరం దీనిని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.

మానవత్వం పరిమళించే...

శృతికి చీరను అందజేస్తున్న దొంతు విజయవిశ్వనాథం దంపతులు

ఆమనగల్లు, జూన్13, ప్రభాతవార్త: తల్లిదండ్రులు కోల్పోయి అనాథగా మారిన యువతి వివాహానికి సహాయం అందజేసి గొప్ప మనస్సును చాటుకున్నారు ఓ ఆదర్శదంపతులు. పట్టణానికి నీరటి మల్లమ్మ, జంగయ్యలు కన్నుమూశారు. పేద కుటుంబానికి చెందిన వారి కుమార్తె శృతికి ఈమధ్యనే వివాహం కుదిరింది. పట్టణానికి చెందిన విజయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతు విజయ విశ్వనాథం దంపతుల దృష్టికి తీసుకుపోగా తల్లిదండ్రులు లేని శృతి వివాహానికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. అమ్మాయి శృతిని వారి ఇంటికి పిలిపించుకుని కుటుంబసభ్యుల సమక్షంలో కాబోయే వధువుకు అర్ధ తులం బంగారం, సంప్రదా

యువశక్తిని మెల్కొలిపేందుకే క్విజ్ కాంపిటిషన్

-కాంగ్రెస్ గ్రామ కమిటి ప్రెసిడెంట్ మైపూస్

మాట్టాడుతున్న మైపూస్

పెద్దేముల్, జూన్ 13, ప్రభాతవార్త:

హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మెల్కొలిపేందుకే కాంగ్రెస్‌పార్టీ తరపున క్విజ్ కాంపిటిషన్ ఏర్పాటు చేసినట్లు గ్రామ కమిటి ప్రెసిడెంట్ మైపూస్ అన్నారు. గ్రామగ్రామాన వెబ్‌లింక్‌తో రిజిస్ట్రేషన్ చేయడానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా మైపూస్ మాట్లాడుతూ 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాదానం ఇచ్చిన వారికిమొదటి బహుమతిగా లాప్‌ట్యాప్, రెండవ బహుమతిగా ఫోన్, మూడవ బహుమతిగా ట్యాబ్‌తో పాటు 40 బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అంతే గాకుండా నియోజకవర్గంలో మహిళా టాపర్‌లకు స్కూటిలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి క్విజ్ పోటిలలో ప్రతిఒక్కరు పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్, తాండూరు కోఆర్డినేటర్ ప్రవీన్, ఆర్డినేటర్స్ కచ్చి ఆవేస్, రాజు నాయక్, నితిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎంపి

- మండల బిఆర్ఎస్ పార్టీ అధక్షుడు చంద్రారెడ్డి తల్లి పార్వతమ్మ మృతి

పాడే మోస్తున్న ఎంపి రంజీత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ జూన్13,ప్రభాతవార్త :

శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి మాతృమూర్తి పార్వతమ్మ మంగళవారం తెల్లవారు జామున తుదిశ్వాస వదిలారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆమె మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులందరి మధ్యన తుది శ్వాస వదిలారు.దీంతో చిన్న గొల్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.పార్వతమ్మ మరణ వార్త తెలియగానే చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ ,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ,శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి సర్పంచ్‌లు దేవరకొండ రమేష్ యాదవ్,పట్టేల సతీష్ యాదవ్,కొత్త మాధవి యాదగిరి రెడ్డి,మహేందర్ రెడ్డి,కౌన్సిలర్లు చెన్నం అశోక్,మేకల వెంకటేష్ ముదిరాజ్,కుమార్ ,అజయ్,అమృత రెడ్డి,పట్టణ ప్రముఖులు కొలను రమణారెడ్డి,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,కె.శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,తోకల మురళి యాదవ్,సింగిల్ విండో చైర్మన్ బురుకుంట సతీష్ దవణాకర్ గౌడ్,నాయకులు కాసుల చంద్రశేఖర్ గౌడ్,నందరాజ్ గౌడ్,పో రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యానందం,ఈరే కార్ శివాజీ,రాజశేఖర్ గౌడ్,తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై పార్వతమ్మకు నివాళులర్పించారు. అనంతరం రంజిత్ రెడ్డి,ప్రకాష్ గౌడ్,అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు.

రాజేందర్ రెడ్డిని పరామర్శించిన సునీత మహేందర్ రెడ్డి

ధారుర్ జూన్13,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎబ్బనూరు మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో మంగళవారం దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరైనారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం రాజేందర్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్,వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు,మండల వైస్ ఎంపిపి విజయ నాయక్,మండల బిఆర్ఎస్ నాయకులు ఎంపిటిసి రవి,శ్రీనివాస్ ,పిఎసిఎస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,నాయకులు యూసుఫ్, ఫజిల్,బిఆర్ఎస్ నాయకులు,ఆర్ కె.కార్యకర్తలు,పాల్గొన్నారు.

ఘనంగా దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం

బొంరాస్‌పేట్,జూన్13,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో సోమవారం నుండి బుధవారం వరకు ఆంజనేయస్వామీ ధ్వజస్థాంభం,విగ్రహల ప్రతిష్టాపన ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పంతులు జ్యోషి సత్యనారయణ రావు,నిర్వహకులు, గ్రామప్రజలు,పెద్దలు తెలిపారు.ఈ ఉత్సవాల్లో మొదటి రోజు సోమవారం నాడు ఉదయం మహగణపతిపూజతో ప్రారంభమై, నవగ్రహ హోమములు,ప్రతి ఇంటి నుండి బిందెలతో నీళ్లు తీసుకువచ్చి జలాదివాసము మంద్రపుష్పం మంగళ నిరాజనం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.రెండవ రోజు మంగళవారం ఉదయం 6గంటలకు సుప్రభాతం వేద పారాయణం, 7గంటలకు ఆలయ ప్రవేశం మూర్తులకు పంచామృత స్నానము, సార్వతోభద్ర మండప సహితసర్వదేవత వాహనము,మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాయంత్రం 6గంటలకు విగ్రహలకు ధ్యానధివాసం,పుష్పఫల ధనాధివాసములు,మంత్రపుష్పం,మంగళహారతులు కార్యక్రమానికి గ్రామప్రజలు,పెద్దలు,మహిళాలు,యువకులు,పాల్గొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏర్పుమళ్ళ గ్రామప్రజలు, పెద్దలు,మహిళలు,యువకులు,భక్తులు,పూజారులు శ్రీనివాస్ చారి,బ్రహ్మచారితదితరులు పాల్గొన్నారు.

-నేడు ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం ః

ఆంజనేయ స్వామీ దేవాలయం అవరణలో బుధవారం నాడు ధ్వజస్థంభం,నవగ్రహాలు,నాభిశిల,నాగులు,నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ధ్వజస్థంభంకు జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు.

ఆడబిడ్డల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ పెద్దపీట

-దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు

-కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్ రూరల్, జూన్ 13 (ప్రభాతవార్త) ః

తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆడబిడ్డలకు అన్న, తమ్ముడు, మేనమామల, కంటికి రెప్పలా సీఎం కేసీఆర్ కాపాడుతున్నారన్నారు. షీ టీంలతో మహిళలకు రక్షణ, ఆసరాతో అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి విప్లవాత్మక పథకాలతో దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. పేదింటి ఆడపడుచుల పెళ్లిల కోసం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్‌తో భరోసా ఇస్తూ ఒంటరి మహిళలకు చేదోడుగా ఉంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించి రాజకీయ వ్యవస్థల్లో భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. తాగునీటి కోసం బిందెలతో కిలో మీటర్ల దూరం వెళ్లకుండా ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అనంతరం మహిళా సంఘాలకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ కృష్ణన్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఆడపిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు

-చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్‌లో మహిళ సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఆర్డిఓ వేణుమాదవరావు

చేవెళ్ల, జూన్ 13, ప్రభాతవార్త

మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ళ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని బోనాలు బతుకమ్మలు కోలాటాలతో ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం సంబరాలను ఘనంగా చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.మహిళలు, తల్లీ బిడ్డల సంక్షేమమే సమాజ ప్రగతికి తొలి మెట్టు, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. మహిళా,శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలనఉ ప్రవేశపెట్టిందన్నారు. పిల్లలు, తల్లుల్లో పోషణలోపం లేకుండా చేయడానికి వివిధ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందన్నారు.మహిళా సంకేమం, సాధికారిత, భద్రతకు పెద్దపీట వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణనే అన్నారు. ఆసరా,పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, గురుకురాలు, మహిళా డిగ్రీ కాలేజీలు, విహబ్,మహిళల పేరుమీదే ప్రభుత్వ ఇండ్లు, స్థలాలు,పట్టాలు, మహిళా రిజర్వేషన్‌లు అత్యున్నత పదవుల్లో మహిళలకు అగ్రస్థానంలో ఉదన్నారు. శివు మరణాలు తగ్గించేందుకు అసుపత్రుల్లో వసతులను కల్పించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునే మహిళలకు తగిన ఆర్థిక సహాయం అందించేందుకు కెసిఆర్ కిట్ పథకంను ప్రవేశపెట్టిన ఘనత సిఎంకు దక్కిందన్నారు. గర్భిణులు బాలింతల సంక్షేమమే లక్ష్యంగా తెచ్చిన పథకం మూడు విడతలుగా రూ.12 వేల రూపాయలనఉ అందిస్తుందన్నారు.మహిళల సర్వోన్నతి కోసం సిఎం కెసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ,అభివృద్ధి భద్రత పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఘనంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ వేణుమాదవరావు, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లీ మాలతీ, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి,వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు జాంగీర్, మోహన్‌రెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి, నర్సింలు, మర్పిల్లి క్రిష్ణారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హయాంలోనే అభివృద్ధి పనులు

తలకొండపల్లి జూన్13,ప్రభాతవార్త :

నాడు ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేయలేదు కాని ఇప్పుడు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభివృద్ధి పనులు చేయడంలేదని ఆరోపించాడం ఎంతో వరకు సమంజసమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ప్రశ్నించారు.మంగళవారం ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...గతంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గెట్ నుండి పడకల్ గ్రామ వరకు కల్వట్లు,బిటి రోడ్డు ఆయన హయాంలోనే వేసినవి తప్ప తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న వంశీ చందర్ రెడ్డి రోడ్డుకి తట్ట మట్టి కూడా వేయలేదని పేర్కొన్నారు.ఇప్పుడేమో కాంగ్రెస్ నాయకులు ఏమి మొహం పెట్టుకొని పాదయాత్ర చేస్తాన్నారంటూ కల్వకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వంశీ చందర్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఉండి ఏమి చేసింద్రో చెప్పాలి అన్నారు.ఉమ్మడి పడకల్‌కి చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదు తట్ట మట్టి రోడ్ల కూడా వేయలేదని ఇక ముందు ఏం చేస్తారని మీతో ఎం అవుతుందని ప్రశ్నించారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.అదే విధంగా బిజెపి తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతుందని దుయ్యబట్టారు. తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ 100 సీట్లు గెలుపు ఖాయమని కల్వకుర్తిలో మళ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ గెలిచి మంత్రి కావడం ఖాయమని గుర్తు పెట్టుకొండి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్,ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి,మాజీ ఎంపిటిసి కడమోని రవి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

-ఎంపిపి దేపావత్ కమ్లి మొత్యనాయక్

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దేపావత్ కమ్లిమొత్యనాయక్

కడ్తాల్,జూన్ 13 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండలంలోని బాలాజీనగర్ తండా, పల్లె చేలుకతండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి దేపావత్ కమ్లిమొత్యనాయక్, స్థానిక సర్పంచ్‌లు రామావత్ కమ్లి, లోక్యనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు.కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రాములుగౌడ్, డా కిరణ్‌కుమార్, సంపూర్ణ, హెల్త్ ఆఫీసర్ సుధీర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి

గోదుమకుంట గ్రామ పంచాయతీలో బ్రోచర్‌ని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ కమిషనర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు

కీసర,జూన్13,ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15వ తేదీన జరుగబోయే పల్లె ప్రగతి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పంచాయతీ రాజ్ కమీషనర్,రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి నాగేశ్వర్ రావు అన్నారు.మంగళవారం డిఎల్‌పిఏ స్మితతో కలిసి గోదుమకుంట గ్రామాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వార్డు సభ్యులు,గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో బ్రోచర్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,చీర శేఖర్ కురుమ,చీర రజిత శ్రీ మహేష్,తాండూరి సంధ్య దశరథగౌడ్,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివయాదవ్ పాల్గొన్నారు.

శ్రీవారి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలి

శ్రీవారి పవిత్రోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న పట్టణ ప్రముఖులు

కొడంగల్,జూన్ 13ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా నిత్య పూజలతో విరాజిల్లుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర దేవాలయ పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు,దేవాలయ శాశ్వత ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,రత్నం,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,డాక్టర్ రవీంద్రయాదవ్,డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ,ఆలయ ఈఓ బాల్‌రాజ్‌లు కోరారు.జులై మాసంలో నిర్వహించే పవిత్రోత్సవాల పోస్టర్‌ను ఆలయంలో అవిష్కరించారు.అనంతరం పవిత్రోత్సవాల నిర్వహణకు సంభందించి మంగళవారం స్థానిక శ్రీవారి ఆలయంలో పట్టణ ప్రముఖులతో చర్చించారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే అక్కడి అర్చక బృంధం అధ్వర్యంలో జులై 12 నుంచి 4 రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాల్లో భాగంగా 12న ఆచార్య వరణము,సేనాధిపతి ఉత్సవం,మృత్యంగ్రహణము, అంకురార్పణ, వేదారంభం,13న ఉత్సవ మూర్తుల శతకలశ తిరుమంజనం,అగ్ని ప్రతిష్ట, విశేష హోమములు,పవిత్ర ప్రతిష్ట,కుంభావాహన,విశేష హోమములు,14న విశేష ఉక్త హోమములు,పవిత్ర సమర్పణ,విశేష హోమములు,15న విశేష హోమములు,పవిత్రోత్సవము,పవిత్రోత్సవ మహా పూర్ణహుతి,కుంభబింబ ప్రదక్షిణము,ప్రోక్షణ,అక్షతారోపణము,అర్చక బహుమానముతో పవిత్రోత్సవాలు ముగుస్తాయన్నారు.కార్యక్రమంలో మురారి వశిష్ట,శ్రీనివాసాచారీ, బాలప్రకాష్,పప్పుధాగ,కిషన్ ధాగ,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

బొంరాస్‌పేట్,జూన్13,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాపల్లితండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా దుస్తులను మంగళవారం అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంవత్సరంకు రెండు జతల దుస్తులను ఉచితంగా అందించడం జరుగుతుందని,ప్రతి విద్యార్థికి దుస్తులతోపాటు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం,ఉచిత బోధన వంటి సౌకర్యలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.విద్యార్థులు ఒకే విధంగా దుస్తులను ధరించడం ద్వార విద్యార్థులలో తేడాలు లేకుండా కలిసి ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఎస్ఎంసి సభ్యులు,తాండప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న ఎఎంసి.

ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన తాండూరు విద్యార్థి



విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, జూన్ 13, ప్రభాతవార్త :

వివిధ యూనివర్సిటీల పరిధిలో రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశానికి గత నెల నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలలో వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన విద్యార్థి స్టేట్ టాపర్‌గా నిలిచింది. సోమవారం విడుదలైన బీఈడీ ప్రవేశ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. తాండూరు పట్టణంలోని గ్రీన్ సిటీ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గొల్ల మొగులప్ప కుమార్తె గొల్ల వినీష స్థానికంగా పట్టణంలోని సింధూ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతోంది. గత నెల మే 18న బీఈడీ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో వినీష రాష్ట్రంలోనే తొలి ర్యాంకు సాధించారు. ఫలితాలలో వినీషకు 150మార్కులకు గాను 117.4 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. వినీష రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు వినీష రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వినీషను అభినందించి ఘనంగా సన్మానించారు. మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దౌల్తాబాద్, జూన్ 13 (ప్రభాతవార్త)ః దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 7మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం కొడంగల్‌లో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మొత్తం రూ.4 లక్షల 12వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్‌రెడ్డి, ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సీనియర్ నాయకులు బాయిరెడ్డి నరోత్తంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలు అందించాలి

-ఎంపిటిసి పడగల్ల అంబరయ్య

పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న యంపిటిసి,ఎస్ఎంసి చైర్మెన్

పెద్దేముల్, జూన్ 13,ప్రభాతవార్త: ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధనలను అందించాలని యంపిటిసి పడగల్ల అంబరయ్య, ఎస్ఎంసి చైర్మెన్ ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, మంచి భోజనంతో పాటు మౌళిక వసతులు కల్పించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషిచేయాలని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతప్ప, ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ పేరుతో విగ్రహాలను పక్కకు నెట్టే ప్రయత్నం సరైంది కాదు

వీరాంజనేయస్వామి ఆలయం దగ్గర విలేకరులతో మాట్లాడుతున్న యువకులు

దౌల్తాబాద్, జూన్ 13 (ప్రభాతవార్త)ః

మైనింగ్ పేరుతో విగ్రహాలను పక్కకు నెట్టే ప్రయత్నం సరైంది కాదని గ్రామస్థులు, యువకులు ఆరోపించారు. దౌల్తాబాద్ గ్రామంలో శంకరగల్లు దగ్గర వెలిసిన వీరాంజనేయస్వామి విగ్రహాన్